361)ఆహిరి

ప॥ పూచినయీదేహమూ పువ్వుగాని పిందెగాని। చేచేత నెవ్వరికి జెప్పనోప బ్రియము॥

చ॥ పుట్టించినదైవము పూరి మేపునా మమ్ము। బట్టినపూర్వకర్మమూ పాసిపొయ్యీనా।
మెట్టినసంసారము మెదిగినపాటే చాలు। తొట్టి కన్న వారినెల్ల దూరనోప మిందుకు॥

చ॥ నొసల వ్రాసినవ్రాలు నుసిగితే మానినా। కొసరి జగము నాకే కొత్తలయ్యీనా।
వుసురుతోడిసుఖము వుండినపాటేచాలు। కొసరి జన్మము లింకా గోరనోప నేను॥

చ॥ యేలినవాడు శ్రీహరి యేమిసేసినా మేలె। వేళతో నాతడే శ్రీవేంకటేశుడు।
పాలించె నాతడు మమ్ము పదివేలులాగులను। యీలాగులనే సుఖ ఇంచేము నేము॥